Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 260 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :260 | బుధవారం 17 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

## భక్తుల డబ్బు.. కల్యాణ మండపాల నిర్మాణానికి కాదు

- ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేం
- రాష్ట్రంలోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- "కల్యాణ మండపాల ఏర్పాటు కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు
- తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా



## 16వేల మంది విదేశీయులను దేశం నుంచి బహిష్కరించనున్న కేంద్రం..!

- ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారందరినీ దేశం నుంచి బహిష్కరించడానికి హెూం వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రణాళికలు
- ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయులకు కఠిన శిక్షలు విధించే కొత్త చట్టం సెప్టెంబర్ 2న అమల్లోకి



## వివేకా కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



- దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఈ అంశాలన్నీ ట్రయల్ కోర్టులో ఎందుకు చెప్పలేదు?
- ఇలాగే పిటిషన్లు వేస్తూ వెళ్తే ట్రయల్ రన్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుంది"
- రాష్ట్ర ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపై సీబీఐ అభిప్రాయమేంటి..




## లేని లిక్కర్ స్కాంలో సిట్ భేతాళ కథలు

- వైఎస్సార్‌సీపీని అణచాలని చూడటం దుర్మార్గం
- చెవిరెడ్డి మీద అక్రమ కేసు పెట్టి వెంటాడుతున్నారు
- సిట్ దర్యాప్తును ప్రజలు నమ్మడం లేదు
- నవ్వుతున్నారు. లోకేష్, చంద్రబాబు వాస్తవాలు తెలుసుకోవాలి"
- "లేని లిక్కర్ స్కాంలో సిట్ ఇంకా భేతాళ కథలే అల్లుతోంది
- వైఎస్ జగన్ చుట్టూ ఉండే నేతలను అరెస్టు చేయటమే లక్ష్యంగా సిట్ పని చేస్తోంది.

## రెవెన్యూ శాఖల పనితీరుపై

# సీఎం అసంతృప్తి




- ఎన్ని సార్లు చెబుతున్నా ప్రజలకు సంతృప్త స్థాయిలో సేవలు అందించటం లేదు
- రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే
- గత పాలకుల వల్ల రాష్ట్రం చాలా కోల్పోయింది
- నేను, పవన్ కల్యాణ్ శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం
- 30 శాతం క్రైమ్ రేట్ తగ్గించే లక్ష్యంతో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు పనిచేయాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అభ్యంతరాల్లేని భూములను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెవెన్యూ విభాగానికి వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం మేర ఆర్ఓఆర్ కు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయి. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో రెవెన్యూ, భూ వివాదాల - మిగతా3లో

## భారత్ నుంచి డీజిల్ దిగుమతులపై ఉక్రెయిన్ ఆంక్షలు

- రష్యా నుంచి ముడి చమురుపై ఆధారపడటంపై ఆందోళనలు
- శక్తి కన్సల్టెన్సీ ०-95 గతంలో ఈ వేసవిలో ఒక ప్రధాన ఉక్రేనియా చమురు శుద్ధి కర్మాగారం మూసివేయడంతో ఇంధన వ్యాపారులు విదేశీ సరఫరాదారులపై ఆధారం

# దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనం



- సీఎం చంద్రబాబు
- సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి
- మూడున్నర దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠ
- 161 మంది ఎమ్మెల్యేలతో అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టామని గుర్తుచేశారు
- అప్పట్లో 18 నెలలకి ఒక ప్రభుత్వం మారేది..

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఒక సంచలనమని ముఖ్యమంత్రి చంద్రబాబు (అన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్సులో ఏర్పాటు చేసి కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు చేసుకున్న వాస్తవాలు ప్రజలకు - మిగతా3లో



## టారిఫ్‌లతో అమెరికాకు కష్టాలు

- మొన్న రష్యా ఆయిల్.. ఇప్పుడు మొక్కజొన్న..
- వాణిజ్య చర్చల వేళ భారత్‌పై అమెరికా ఒత్తిడి తంత్రం
- అసంపూర్తిగా నిలిచిపోయిన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు పునఃప్రారంభానికి ముందు అగ్రరాజ్యం తన ఒత్తిడి తంత్రాన్ని కొనసాగిస్తోంది.

## రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్న జగన్ రెడ్డి

- రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన చేస్తున్నాడని మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు
- జగన్ పాలనలో రైతులు కన్నీరు మున్నీరయ్యారని వెల్లడి
- జగన్ కు మద్దతు ధర విధానం తెలుసా అంటూ ప్రశ్నించిన మంత్రి అచ్చెన్న
- రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదు, క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించాలని జగన్ పై ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఉల్లి, టమోటా రైతుల దీనస్థితి అంటూ జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. రైతుల కష్టాలు నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే తన పాలనలోనే రైతులను దోపిడీకి గురి చేయడమేంటి అని ప్రశ్నించారు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమోటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు - మిగతా3లో



## సామాన్య కార్యకర్త నుంచి.. అత్యున్నత స్థాయికి

- నరేంద్రమోడీ 75వ పుట్టిన రోజు
- ప్రస్తుతం నరేంద్ర మోడీ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది
- ఒక సామాన్య ప్రచారకర్త నుంచి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆ తర్వాత దేశ ప్రధానమంత్రి వరకు ఆయన ప్రయాణం చాలా స్ఫూర్తిదాయకం.
- ప్రధానమంత్రి మోడీ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాద్‌నగర్ అనే చిన్న పట్టణంలో జన్మించారు

## గాజాలో ఇజ్రాయెల్ మారణహెూమం

- తాజా దాడుల్లో 62 మంది మృతి
- హమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి.
- ఐడీఎఫ్ దాడుల్లో వందలాది మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోతున్నారు.
- పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోంది

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన చైర్మన్ బి ఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు



**తిరుమల, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 16:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు బోర్డు మీటింగ్ నిర్వహించారు. అనంతరం తిరుమల చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ని టిటిడి పాలకమండలి చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ నెలలో విజయదశమి సందర్భంగా తిరుమలలో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు విచ్చేయాలని గవర్నర్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, బోర్డు మెంబర్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయ చైర్మన్‌గా రామిశెట్టి రాజశేఖర్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** శ్రీశ్రీ వల్లిదేవయాని సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నూతన చైర్మన్గా రామి శెట్టి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవానికి కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్వేటి నగర్ మండలం శ్రీవల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్య దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం నిర్వ హించారు. కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి కమిటీ కమిటీ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన పాలకమండలిని నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ యుగంధర్, మాజీ చైర్మన్ రవి యాదవ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ డైరెక్టర్ నాగే శ్వరరావు మాజీ ఎంపీపీ రవిరాజు మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ ఎమ్మెల్యే సోదరుడు రాజా, బిజెపి యువత పెద్దతయురు గిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టుకు హాజరైన తెలుగు తమ్ముళ్లు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హోదాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం కొల్లుపల్లిలో పర్యటించినప్పుడు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో టిడిపి నేతలపై వివిధ కేసులు నమోదయ్యాయి. కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు మాట్లాడుతూ.. త్వరలో తమకు న్యాయం జరుగుతుందన్న దృఢ సంకల్పం వ్యక్తపరిచారు. కోర్టుకు హాజరు అయిన వారిలో మాజీ శాసన మండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, కుప్పం నియోజకవర్గ పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు మంజునాథ్, కొత్తపేట పార్టీ ఇంచార్జ్ ముకేశ్ అప్పు, నాయకులు మునెప్ప, చెక్కు నాత్తం మని, ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛ వార్డుగా 20వ వార్డు ఎంపిక





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** స్వచ్ఛ కుప్పం - స్వర్ణ కుప్పంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై కుప్పం పట్టణంలో మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ వార్డుగా గుర్తిస్తూ, ప్రతి ఇంటి నుండి డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ వంద శాతం జరుగుతా ఉందని 20వ వార్డును స్వచ్ వార్డుగా ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పి కే యం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా 20 వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్ సోమశేఖర్ ను అభినందించారు.

# కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు డా కె వి చిదంబరం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జీవ రాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రతి ఏడాది సెప్టెంబరు 16వ తేదీన ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటాం అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసిన ముఖ్య అతిథి ఎం సురేష్ కుమార్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పునుంచి కాపాడుతుంది. మోటారు



వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, ఏసీలను విని యోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని గుర్తు చేస్తూ మానవాళికి కలిగే అంతరాల ను తగ్గించుకోవడానికి ప్రకృతిలోనికి తిరిగి పోదాం అనే నినాదంతో ఆహార అల వాట్ల లోనూ పూర్వ పద్ధతులే శ్రేయస్కరమని హితవు పలికారు. అలాగే రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు మరియు ఐక్యు ఏసి కో ఆర్డినేటర్ ఎల్ బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకొని, వాయు కాలుష్యము నుండి విముక్తి పొందేలా అలవాట్లు మార్చుకొని, క్యాన్సర్ వంటి రోగాలకు దూరంగా ఉండా లని, ఆరోగ్యమే మహాభాగ్యము అని ప్రతి విద్యార్థి గ్రహించి సమాజంలో మానవాళికి ఈ సమాచారాన్ని చెరవేయాలని హితవు పలికారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు పోస్టర్ ప్రెజెంటేష న్, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి నారాయణమూర్తి, అకడమిక్ కో ఆర్డినేటర్ సి రాజ్యలక్ష్మి, డా కె మాధవి,డి పద్మావతి,ఎన్ శ్రీనివాసులు, రవికుమార్, డా సుదర్శనం,డా జి నాగరాజు తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వైభవంగా జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** కుప్పంనియోజకవర్గం శాంతిపురంమండ లం తెలుగుదేశంనాయకులు గుంజార్లపల్లి సర్పంచ్ ఎద్దులింటి జనార్దన్ రెడ్డి(జెనీ) జన్మదినం పురస్కరించుకొని మంగళవారం టిడిపి పార్టీ కార్యకర్తలు శ్రేయోభి లాషులు అభిమానులుపెద్ద ఎత్తున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను గజమాలతో దుశ్యాలువాళ్ళతో, గజమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు నందిగమ్ ఉదయ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జిలు రాజేంద్ర నాగరాజు, చంద్ర, ఆర్ఎస్ మని, బసవరాజు, రామచంద్ర నాయుడు, శేఖర్, చలపతి, హరినాథ్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కుమార్, జయరాజు, సింగరి, శ్రీనివాసులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

### వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ను విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంపై ఫీల్డ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలోగ్రామస్థాయిలో పనిచేసే ఫీల్డ్ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేసి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరగనున్న కార్యక్రమముపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫీల్డ్ సిబ్బందికి శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కార్యక్రమం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. మహిళలకు, తల్లి బిడ్డలకు, కిశోర బాలికలకు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రక్తపోటు మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, క్షయ వ్యాధి స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందని, పౌష్టికాహారము, మానసిక ఆరోగ్య సమస్యలు, కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ విష యాలను గ్రామస్తులందరికీ తెలియపరచాలని, క్యాంపు రోజు వారందరూ పాల్గొనేటట్లు చేయా లని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను పరిరక్షించడం మన అందరి బాధ్యత




**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** ఓజోన్ పొరను పరిరక్షించడం మనందరి బాధ్యతని ప్రధానోపాధ్యాయులు శ్రీవాణి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ పొర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీవాణి మాట్లాడుతూ కార్బన్ ఉద్గారాల ఫలితంగా ఓజోన్ కొరకు వాటిని నష్టాలను వివరించారు. పాఠశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు రహమద్ భాషా, రేణుక దేవి ,రాజేంద్ర మాట్లాడుతూ భూమి యొక్క స్లాటో ఆవరణంలో 15 నుంచి 30 కిలోమీటర్ల ఎత్తిలో ఉన్న పొరను ఓజోన్ పొర అంటారని అన్నారు. సూర్య నుండి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాలను శోకకుండా మానవ జాతికి రక్షణ కల్పిస్తుందని అన్నారు. అలాగే ఈ కిరణాలను మొక్కలు, జంతువులు, పక్షుల లను కాపాడుతాయని మనుషులలో చర్మ క్యాన్సర్ వడదెబ్బ కంటికి హాని నుండి రక్షించవచ్చన్నారు. ఏసీలు ఫ్రిజ్లు నుండి వెలువడే క్లోరోఫ్లోరో కార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

## రిటైర్డ్ టీచర్ ప్రభాకర్ రెడ్డికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పులిచెర్ల,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** పులిచెర్ల మండలం మతుకువారిపల్లెకి చెందిన రిటైర్డ్ టీచర్ ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రిటైర్డ్ టీచర్ ప్రభాకర్ రెడ్డి భౌతికయానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి,వైసిపి మండల అధ్యక్షులు నాదముని రెడ్డి,రెడ్డీశ్వర రెడ్డి,నిరంజన్ రెడ్డి,పలువురు సన్నిధిలో ప్రభాకర్ రెడ్డికి. నివాళులర్పించారు.

## ప్రభుత్వ బడులకు కొత్త సార్లు వచ్చారు



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** ప్రభుత్వ బడులకు కొత్త సార్లు వచ్చారు. గత ఐదు సంవత్సరాలగా డీఎస్సీ నోటి ఫికేషన్ రాక కళ్ళు కాయల ఎదురుచూస్తు న్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో వారి కళ్ళల్లో ఆనందం మెరిసింది. 2025 డీఎస్సీ మెరిట్ జాబితాను అమరావతిలో సోమవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ విడుదల చేశారు. దీంతో కొత్తగా ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు సంతోషపడుతున్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరుకు చెందిన వజ్రాల జబ్బార్ సాహెబ్ కుమారుడు వజ్రాల ఆశ్రఫ్ ఆలీ. ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. అశ్రుఫ్ అలీ ఇదివరలో పులిచెర్ల మండలం సిఆర్పిగా విధులు నిర్వహించారు. ఉపాధ్యాయుడిగా ఎంపికైన అశ్రుఫ్ ఆలీని, ఎంఈఓలు సిద్ధరామయ్య పోకల తాతయ్య, సిఆర్పిలు మునీర్ అహ్మద్, వేణు గోపాల్, మునీశ్వర, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్,సి ఓ ఇంతియాజ్ అహ్మద్, మెసెంజర్ మునికృష్ణ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** పులిచెర్ల మండలం కల్లూరు ఎస్.ఆర్ పెట్రోల్ బంక్ ఆవరణంలో వెలసిన శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవ స్థానంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహిం చారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహామంగళ హారతి గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు పురోహితులు రాజశే ఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా పులిచెర్ల వాస్తవ్యులు శ్రీ పూజిత, పుష్ప వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల కుపెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సత్తా చాటాలి.

### రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16:** మండల పరిధిలోని ఓగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం మండల స్థాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల స్కూల్ గేమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏ ఎమ్ రంగనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రతిభావంతులైన విద్యార్థులు వాటిని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళవారం ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలు చెందిన సీనియర్ జూనియర్ బాలబాలికులకు విడివిడిగా కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు, చౌడప్ప, రాంబాబు, స్థానిక సర్పంచ్ లలితా శివకుమార్, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్ తోపాటు ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రెవెన్యూ శాఖల పనితీరుపై సీఎం అసంతృప్తి

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదులు వచ్చాయి. రీసర్వే చేసి ఈ రికార్డులను సరి చేయాలి. నిర్దేశిత గడువులోగా వీటిని ప్రక్షాళన చేయాలి. వివిధ ధృవీకరణ పత్రాలకు సంబంధించి ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు. కులం ఎవరిదీ మారిపోదు దానిని శాశ్వత ప్రాతిపదికన ఇవ్వాలి. నివాస, వయో ధృవీకరణ కోసం ప్రతీ ఏటా జారీ చేయొచ్చు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏటా కలుగుతుంది. తిరుపతి ఎర్రచందనం డిపో సీసీ టీవీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించండి. వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్స్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సి అవసరం ఉంది. గతంతో పోల్చుకుంటే కొన్ని శాఖల పనితీరు మెరుగు అయినా... రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాల్సి ఉంది. ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతప్త స్థాయిలో సేవలు అందించటం లేదు. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించాం. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తాం. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలి. ఇకపై తమ తమ శాఖలకు




సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదు. ఆర్టీజీఎస్ నుంచి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలి. దానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయించాలి. ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరుతూ ఉండడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని... ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టాలి. ఆ కాలం ముగిసింది." అని చంద్రబాబు స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తాం. నెక్సట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలి. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోంది. నవంబరు నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు ఎక్కడెక్కడ తమ పనితీరు మెరుగుపరుచుకోవాలో కూడా రియల్ టైమ్ లో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం.

# రైతుల పట్ల మెసలికన్నీరు కారుస్తున్న జగన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్ధతు ధరలు, రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదు, క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జగన్ పాలనలో రైతులు కన్నీరు మున్నీరయ్యారు... ఇప్పుడు ఆయన కార్చే కన్నీరు మొసలి కన్నీరు తప్ప మరేదీ కాదన్నారు. ప్రస్తుతం ఉల్లి రైతులను ఆదుకోవడం లేదని జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడని, మార్కెట్ లో ధరలు పెరగడం, తగ్గడం అనేది మార్కెట్ డైనమిక్స్ డిసైడ్ చేస్తాయని, ధరలు తగ్గినప్పుడు వ్యవసాయ ఉత్పత్తులకు మద్ధతు ధరను అందించి రైతులకు న్యాయం చేస్తామని, ధరలు పెరిగినప్పుడు సబ్సీడి రూపంలో వినియోగదారులకు సరసమైన ధరలలో ఉత్పత్తులను అందచేస్తామని తెలిపారు. 2025 లో ఉల్లి ధరలు పతనమవుతున్నాయని ముందస్తు అంచనా వేసి క్వాలిటీతో సంబంధం లేకుండా 1200 మద్ధతు ధరను ప్రకటించామని తెలిపారు. తొలుత మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే ప్రత్యక్షంగా రైతులకు ఉల్లి క్వింటాకు 1200 చెల్లించి కొనుగోలు చేసి రైతుబజార్ల ద్వారా అమ్మకాలు చేయడం జరిగిందన్నారు. డిమాండ్ ను మించి ఒకే సారి రైతులు పంటను మార్కెట్ కు తీసుకురావడంతో మార్కెట్ వ్యత్యాసపు ధరను ప్రకటించామని...1200 క్వింటా ఉంటే ఆ ధరకు తక్కువగా రైతులకు లభిస్తే మిగిలిన నగదును ప్రభుత్వమే రైతులకు చెల్లిస్తుందన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని, 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించామని తెలిపారు. 2025 సంవత్సరంలో ఈ నెల 15 వ తేదీ వరకు రైతు బజార్ల కోసం 9014 క్వింటా ఉల్లిని కొనుగోలు చేశాం. మార్క్ ఫెడ్ ద్వారా 53239 క్వింటాలను సేకరించాం. వ్యాపారుల ద్వారా 15292 క్వింటాల ఉల్లిని నేరుగా కోనుగోలు చేయడం జరిగింది. ధర వ్యత్యాస పథకం కింద మార్క్ ఫెడ్ %ఢ% ప్రైవేట్ వ్యాపారుల ద్వారా 51268 క్వింటాల ఉల్లిని కోనుగోలు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా 931 మంది రైతుల ద్వారా 5.97 కోట్ల ఉల్లిని కోనుగోలు చేసిందని, అందులో ధర వ్యత్యాసం కింద 752 మంది రైతులకు 4.25 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

జగన్ హయాంలో 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా జగన్ గుండె కరగలేదా.. కేవలం 250 మంది రైతుల దగ్గర 75 లక్షలు ఇచ్చి ఉల్లిని కొన్న నువ్వు రైతుల గురించి మాట్లాడుతున్నావు అంటూ ధ్వజమెత్తారు. ప్రస్తుతం రైతు బజార్లలో 12 నుంచి 15 రూ ఉల్లి కేజీ అమ్ముతుంటే, ప్రైవేట్ సంస్థ బిగ్ బాస్కెట్ లో 34 రూ కేజీ అంటూ ప్రజలకు నష్టాన్ని చేకూర్చే విషయాలను కార్పొరేట్ మాజీ సీఎం వెల్లడించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2020లో మీ ప్రభుత్వ సమయంలో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు మీ సమయంలో ఎంత మంది దగ్గర కొన్నావు, ఎన్ని కోట్లు రైతులకు అందచేశారు అన్న విషయంపై వివరాలు చెప్పగలరా... బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసిరారు. మార్కెట్ ధరల వ్యత్యాసాల సమయంలో రైతుల పట్ల ఎలా వ్యవహరించాం అనేది ముఖ్యం.. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను ఉదాహరణలతో సహా వెల్లడించామని, ఇలా బహిరంగంగా తెలిపే దమ్ము, ధైర్యం జగన్ కు ఉందా అని ప్రశ్నించారు.

**టమోటా**

మార్కెట్ లో ధరలు పడిపోకముందే, ధర తగ్గింది, విపరీతంగా సరుకు మార్కెట్ కు వస్తుంది అనే తప్పుడు సమాచారాన్ని జగన్ %ఢ% కో సృష్టించారని, రైతులకు రావలసిన గిట్టుబాటు ధర రాకుండా చేయడం కుట్రకోణం దాగి ఉందని అనుమానం కలుగుతుందని మంత్రి అచ్చెన్న అన్నారు. గత సంవత్సరం, అంటే 2024-2025 లో ధరలు తక్కువగా ఉండటం వల్ల రాయలసీమ ప్రాంత రైతుల నుండి రూ 2.00 కోట్ల విలువైన 1677.50 మెట్రిక్ టన్నుల టమోటాను సేకరించి, డిసంబర్-2024 నుండి మార్చి-2025 వరకు లాభనష్టాలు లేకుండా రాష్ట్రంలోని రైతు బజార్ల ద్వారా విక్రయించాం 2025-26 సంవత్సరంలో ఏప్రిల్ %ఢ% మే నెలల్లో ధరలు తక్కువగా ఉండటం వలన రైతుల నుండి 1.25 కోట్ల విలువైన 1141 మెట్రిక్ టన్నుల టమోటాను కొనుగోలు చేసి రాష్ట్రంలోని రైతు బజార్లకు లాభనష్టం లేకుండా సరఫరా చేసాం. నేటి వరకు సుమారు 75 మెట్రిక్ టన్నుల టమోటాను కొనుగోలు చేసి రాష్ట్రంలోని రైతు బజార్లకు లాభనష్టం లేకుండా సరఫరా చేసాం. వైసీపీ హయాంలో 3780 మెట్రిక్ టన్నుల టమోటా పంటను సేకరించగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పడి నుండి నేటి వరకు 4672 మెట్రిక్ టన్నుల టమోటా పంటను సేకరించామని తెలిపారు. ఎదో ఒక మార్కెట్ లో క్వాలీటి బాలేని పంటను హైలేట్ చేస్తున్నారని, రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తూ తప్పుడు కథనాలను సృష్టించి రైతులను మోసం చేస్తున్నాడని, దీని వలన మరింత మార్కెట్ పడిపోతుందని అన్నారు. అయినప్పటికి రైతుల వద్ద కోనుగోలు చేసి రైతు బజార్లులలో అమ్మేందుకు చర్యలు చేపడుతున్నామని, రైతులను ఆదుకునే విషయంలో మీచేత చెప్పించుకునే స్థితికి మేము చేరుకోలేదు అన్న విషయాన్ని గుర్తించుకోవాలని జగన్ కు మంత్రి అచ్చెన్న సూచించారు.

# జనసేనను గాడిన పెట్టేశారా

కాకినాడ : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సొంత పార్టీలో ప్రక్షాళన చేపట్టారు. ఒకరు ఇన్ ఛార్జిగా ఉంటే ఇబ్బందులు వస్తున్నాయని ఆయన గ్రహించారు. అంతేకాదు పిఠాపురం నియోజకవర్గం జనసేనలో గ్రూపులుగా తయారవ్వడంపై కూడా పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆధిపత్యం కోసం వినియోగించుకుంటే అందరం ఇబ్బంది పడతామని హెచ్చరించారు. ఒకరు ఇన్ ఛార్జిగా వ్యవహరించడం వల్లనే ఇలా జరుగుతుందని భావించిన పవన్ కల్యాణ్ ఇక పిఠాపురం నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా అందుకు ఫైవ్ మెన్ కమిటీని నియమించారు.. పిఠాపురం నియోజకవర్గంలో ఇక ఏ నిర్ణయమైనా సరే ఫైవ్ మెన్ కమిటీ కూర్చుని నిర్ణయం తీసుకునేలా ఏర్పాటు చేశారు. కాకినాడ పార్లమెంటు సభ్యుడు ఉదయ్ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పిడు గు హరిప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులను ఇన్ ఛార్జులుగా నియమించారు. దీంతో ఇప్పటివరకూ అనేక గ్రూపులుగా ఉన్నవారంతా ఒక్కటయి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఉపకరిస్తుందని పవన్ కల్యాణ్ అంచనా వేశారు. ఉప ముఖ్యమంత్రిగా తాను పిఠాపురం నియోజకవర్గంపై పూర్తి స్థాయి దృష్టి పెట్టడం లేదు కనుక ఇప్పటి వరకూ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇన్ ఛార్జిగా వ్యవహరించారు.. అయితే మర్రెడ్డి శ్రీనివాసరావు ఏకపక్ష నిర్ణయాలతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల జరిగినసమావేశంలో పవన్ కల్యాణ్ కు జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో? వారి ముందే మర్రెడ్డిని పవన్ కల్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలిసింది. ఒకరిచేతిలో పవర్ ఉండే కంటే ఐదుగురు కలసి తీసుకునే నిర్ణయాలు ఆలోచించి అందరికీ నచ్చేలా ఉంటాయని భావించిన పవన్ కల్యాణ్ ఐదుగురితో ఒక కమిటీని నియమించారు.



పిఠాపురంలో గెలిచారు పవన్ కళ్యాణ్. రాష్ట్రస్థాయిలో మంత్రి పదవులతో పాటు డిప్యూటీ సీఎం హోదాలో ఉండడంతో తరచూ పిఠాపురం రావడానికి కుదరదు. అందుకే నియోజకవర్గ ఇన్ఛార్జిగా మర్రెడ్డి శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు. అయితే శ్రీనివాసరావు పార్టీ శ్రేణులను కలుపు కెల్లడం లేదన్న విమర్శ ఉంది. ఇటీవల జనసేన సమావేశంలో పవన్ కు స్థానిక నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఈ ఫిర్యాదులు పెరగడంతో ఐదుగురు నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇకనుంచి జనసేన కార్యక్రమాలన్నీ చేబ్రోలు లోని పవన్ నివాసం నుంచి నిర్వహించనున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీసులో జనసేన కార్యకలాపాలు జరిగేవి. అయితే ఒక్కసారిగా పిఠాపురం జనసేనలో అనేక రకాల పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. పార్టీని గాడిలో పెట్టేందుకేనని జనసేన వర్గాలు చెబుతున్నాయిఇక తాజాగా పార్టీ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన కార్యక్రమాలను చేబ్రోలులోని పవన్ కల్యాణ్ నివాసం నుంచే నిర్వహించాలని డిసైడ్ చేయడం కూడా ఆయన తీసుకున్న కీలక నిర్ణయంగా చెప్పాలి. మర్రెడ్డి పిఠాపురంలో ఏర్పాటు చేసుకున్న పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసి చేబ్రోలు నుంచి నిర్వహించాలన్న ఆదేశాలతో ఇప్పటికైనా పిఠాపురం నియోజవర్గంలో జనసేన గాడినపడుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## వివేకా కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** వివేకా హత్య కేసులో నిందితుల బెయిల్ రద్దుపై తాము జోక్యం చేసుకోం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అంశంపై ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ముగిసిందని అడిషనల్ సొలిసిటర్ జనరల్.. సుప్రీంకోర్టుకు తెలిపారు. తదుపరి దర్యాప్తు అంశంపై కోర్టుదే నిర్ణయం అని ఏఎస్జీ తెలిపారు. "దర్యాప్తు చేయాలన్న పిటిషనర్ వాదనలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "మీరు బస్ మిస్సయ్యారు.. ఇప్పటికే ఛార్జ్‌షీట్ దాఖలైంది. ఆ దశలోనే ఈ అంశాలు చెప్పాలి కదా?. దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఈ అంశాలన్నీ ట్రయల్ కోర్టులో ఎందుకు చెప్పలేదు?. ఇలాగే పిటిషన్లు వేస్తూ వెళ్తే ట్రయల్ రన్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుంది" అంటూ కోర్టు వ్యాఖ్యానించింది.

**సుప్రీంకోర్టులో వివేకా హత్య కేసు విచారణ**

కాగా, గత నెలలో వివేకా హత్య కేసులో దర్యాప్తు పూర్తయిందని సీబీఐ సుప్రీంకోర్టుకు తెలిపిన సంగతి తెలిసిందే. గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు 'ఈ కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తోందా.. రాష్ట్ర ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపై సీబీఐ అభిప్రాయమేంటి.. కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏక కాలంలో కొనసాగించే అవకాశం ఉందా..'అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత నెల ఆగస్టు5న మరోసారి జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టగా.. వివేకా హత్య కేసుకు సంబంధించి దర్యాప్తు పూర్తయిందని సుప్రీం కోర్టుకు సీబీఐ వివరించింది. ఇవాళ(మంగళవారం) ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. నిందితుల బెయిల్ రద్దుపై తాము జోక్యం చేసుకోలేమని.. తదుపరి దర్యాప్తు అంశంపై ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని పేర్కొంది.

## దేశ రాజకీయాల్లో 1983 ఒక ంచలనం

-మొదటిపేజీ తరువాయి



తెలుస్తాయన్నారు. మూడున్నర దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పారు. 161 మంది ఎమ్మెల్యేలతో అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టామని గుర్తుచేశారు. అప్పట్లో 18 నెలలకి ఒక ప్రభుత్వం మారేది.. మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి జరిగిన ద్రోహంపై ప్రజలు తిరగబడ్డారన్నారు. ఇంద్రసేనారెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలను తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. దేశంలో నాయకులందరినీ ఏక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆ రోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహరించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. దేశంలో తమకు ఎవరూ ఆశ్రయం ఇవ్వకపోతే రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉందని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇచ్చేవరకు పోరాటం చేస్తామని.. కచ్చితంగా సాధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని చెప్పిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నదులు అనుసంధానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం అమలవుతోందని చెప్పారు. ఎన్టీఆర్ చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన కాంగ్రెస్ వ్యతిరేక ఉద్యమం దేశంలో ఇప్పుడు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ వేసిన ఫౌండేషన్ ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం సుస్థిరంగా ఉండేందుకు దోహదపడుతోందన్నారు.

## వర్షం బీభత్సం - కూలిన రైల్వే ప్రహరీ గోడ



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16 :**

రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే అధికారులు తమ హద్దులో నిర్మించిన ప్రహరీ గోడ సోమవారం రాత్రి పడిన వర్షానికి కూలిపోయింది. భారీ వర్షానికి తట్టుకోలేక ప్రహరీ గోడ కూలిపోవడంతో, గోడకు ఆనుకొని ఉన్న రెండు ఇళ్లలోని బాత్రూములు పూర్తిగా దెబ్బతిన్నాయి. గోడ కూలిన సమయానికి ఎవరు ఇళ్లలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు మాట్లాడుతూ రైల్వే అధికారులు ప్రహరీ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మరింత ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోడ కూలిన ఘటన పై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గుంతలతో ప్రమాదకరంగా మారిన
## రేణిగుంట పాత చెక్ పోస్ట్ రోడ్డు



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 16 :**

రేణిగుంట పాతచెక్ పోస్ట్ రహదారి గుంతలతో నిండిపోయి, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. రహదారి మొత్తం గుంతలతో నిండిపోవడంతో ప్రతి రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈ రహదారి మీద ప్రయాణం ఒక సవాలుగా మారింది. పాత చెక్ పోస్ట్ రహదారి రాకపోకల దృష్ట్యా కీలకమైనదని, అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మరమ్మతులు జరగకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వాహనాలు, బైక్ సవారీలకు ఈ గుంతలు ప్రాణహాని ముప్పుగా మారుతు న్నాయని వాహన చోదకులు అంటున్నారు. ప్రజలు పలుమార్లు సమస్యను లేవనెత్తినా, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శించారు. తక్షణమే రహదారిని మరమ్మతు చేసి, గుంతలు పూడ్చి,సురక్షిత రాకపోకలు కల్పించాలని కోరుతున్నారు.

